# Practice Bits

**1. బ్రిటిష్ పాలనా కాలంలో భారత వైశ్రాయ్‌ల చారిత్రక క్రమం?**

(సివిల్స్ - 2004)

1) కర్జన్ 2) చెమ్స్‌ఫోర్డ్

3) హార్డింగ్ 4) ఇర్విన్

ఎ) 1, 2, 3, 4 బి) 2, 4, 1, 3

సి) 1, 4, 2, 3 డి) 2, 3, 1, 4

సమాధానం : ఎ

**వివరణ :** లార్డ్‌కర్జన్ (1898 - 1905)

లాంచెమ్స్ ఫర్డ్ (1916 - 1921)

హార్డింగ్ II - (1910 - 1916)

ఇర్విన్ (1926 - 1931)

**2. భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో కింది సంఘటనల చారిత్రక క్రమం?**

(సివిల్స్- 2004)

ఎ) చౌరీచౌరా తిరుగుబాటు

బి) మింటో - మార్లే సంస్కరణలు

సి) దండి యాత్ర

డి) మాంటెగ్ - చెమ్స్‌ఫోర్డ్ సంస్కరణలు

ఎ) ఎ, సి, బి, డి బి) బి, డి, ఎ, సి

సి) ఎ, డి, బి, సి డి) బి, సి, ఎ, డి

సమాధానం: బి

**వివరణ:** చౌరీచౌరా తిరుగుబాటు (1922, ఫిబ్ర వరి), మింటో - మార్లే సంస్కరణలు (1909 డిసెం బర్), దండి యాత్ర (1930, మార్చి 12న ప్రారం భం) మాంటెగ్ చెమ్స్ ఫోర్డ్ సంస్కరణలు (1919)

**3. కింది వ్యాఖ్యానాలు పరిశీలించి వాటిలో సరై నవి గుర్తించండి?**

(సివిల్స్ - 2004)

1) మూడో పానిపట్టు యుద్ధంలో అహ్మద్ షా అబ్దాలీ, ఇబ్రహీంలోడీని ఓడించాడు

2) మూడో ఆంగ్లో - మైసూరు యుద్ధంలో టిప్పు సుల్తాన్ మరణించాడు

3) ప్లాసీ యుద్ధంలో నవాబ్ సిరాజ్-ఉద్- దౌలాను ఓడించడానికి మీర్ జాఫర్ ఆంగ్లే యులతో కలిసి కుట్ర పన్నాడు.

ఎ) 1, 2, 3 బి) 3

సి) 2, 3 డి) ఏదీ కాదు

సమాధానం: బి

**వివరణ:** 1) మూడో పానిపట్టు యుద్ధం 1761లో అహమ్మద్ షా అబ్దాలీ, మరాఠాలకు మధ్య జరి గింది. ఈ యుద్ధంలో మరాఠా తరపున పోరాడిన విశ్వాసరావు, సదాశివరావుతో పాటు 20,000 మంది సైన్యం చనిపోయారు. ఈ వార్త విన్న పీష్వా బాలాజీ రావు పూనాలో మరణించాడు.

2) మూడో ఆంగ్లో – మైసూరు యుద్ధం (1790 – 1792) టిప్పుసుల్తాన్, బ్రిటిషర్ల మధ్య జరిగింది. అప్పటి గవర్నర్ జనరల్ కారన్‌వాలీస్ (1786 – 1793) ఈ యుద్ధంలో ఇంగ్లిష్ కెప్టెన్ రీడ్ చిన్న సైన్యంతోనే గుర్రంకొండ మొదలైన ప్రాంతాలు ఆక్ర మించాడు. బ్రిటిష్ సైన్యాలు శ్రీరంగపట్నం సమీ పించగా 1792లో గత్యంతరం లేక టిప్పు బ్రిటిష ర్లతో శ్రీరంగపట్నం సంధి చేసుకున్నాడు. షరతుల మేరకు దాదాపు సగం రాజ్యం కోల్పోయాడు. 1799 నాల్గో మైసూర్ యుద్ధంలో టిప్పు సుల్తాన్ చనిపో యాడు.

3) ప్లాసీ యుద్ధం 1757లో అప్పటి బెంగాల్ నవాబు సిరాజుద్దౌలా, బ్రిటిషర్ల తరపున రాబర్ట్ క్లైవ్‌ల మధ్య జరిగింది. ఈ యుద్ధానికి ఏడాది ముందు అంటే 1756 జూన్ 20న సిరాజ్ కలకత్తా ప్రవేశించి బ్రిటిషర్లను ఓడించాడు. 146 మంది ఆంగ్లేయులను చీకటి గదిలో బంధించాడు. ఈ సం ఘటన భారతదేశ చరిత్రలో ''కలకత్తా చీకటి గది ఉదంతంగా'' ప్రసిద్ధి కెక్కింది. అప్పటి కలకత్తా ఫోర్ట్ విలియం గవర్నర్ డ్రేక్ పారిపోయి పుల్టా దీవుల్లో తలదాచుకొన్నాడు. ఆ తర్వాత భారతదేశానికొ చ్చిన రాబర్ట్‌క్లైవ్ సిరాజ్ సైనికాధికారి మీర్ జాఫర్‌తో కలిసి కుట్రపన్ని 1757లో సిరాజ్‌ను ప్లాసీ వద్ద ఓడించాడు.

**4. సరికాని జత?**

**(సివిల్స్– 2004)**

ఎ) ఫిట్స్ ఇండియా చట్టం : వారెన్ హేస్టింగ్స్

బి) రాజ్యసంక్రమణ సిద్ధాంతం : డల్హౌసీ

సి) స్వదేశీ ప్రెస్ చట్టం : కర్జన్

డి) ఇల్బర్ట్ బిల్ : రిప్పన్

సమాధానం: సి

**వివరణ:** ఎ) ఫిట్స్ ఇండియా చట్టం 1784లో వారెన్ హేస్టింగ్స్ (1773 – 1785) బెంగాల్ గవర్నర్ జన రల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు. అప్పటి బ్రిటన్ ప్రధాని 'విలియంఫిట్' పేరు మీద ఈ చట్టం విడు దలైంది. దీని ప్రకారం బోర్డ్ ఆఫ్ కంట్రోల్ స్థాపిం చారు. ఇందులో ఆరు మంది కమిషనర్లు భారత వ్యవహారాల నియంత్రణ సమీక్షిస్తారు. గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో సభ్యుల సంఖ్యను 4 నుంచి 3కు తగ్గించారు.

బి. రాజ్యసంక్రమణ సిద్ధాంతాన్ని డల్హౌసి 1848లో ప్రవేశపెట్టాడు. దీని ప్రకారం స్వతంత్ర రాజులకు పుత్రులు లేని సందర్భంలో ఆ రాజ్యాలు దత్త కుమా రులకు చెందక బ్రిటిష్ కంపెనీకి సంక్రమిస్తాయి.

దీన్ని 'దత్త స్వీకార రద్దు చట్టం' అని కూడా అం టారు. ఈ పద్ధతి ప్రవేశపెట్టిన కాలంలో అనేక స్వదేశీ సంస్థాన రాజులు కుమారులు లేకుండా మర ణించిన కారణంగా వారి రాజ్యాలన్నీ బ్రిటిషర్లకే సం క్రమించాయి. ఆ విధంగా డల్హౌసీ సతారా (1848) జైత్‌పూర్, సంబల్ పూర్ (1849), భగత్ (1850), ఉదయపూర్ (1852)లను ఆక్రమించాడు. ఈ సిద్ధాంతం సిపాయిల తిరుగుబాటుకు ఒక ప్రధాన కారణంగా మారింది.

సి) స్వదేశీ ప్రెస్ చట్టం – 1910 లార్డ్‌హేర్డింజ్ – II కాలంలో ప్రవేశపెట్టారు. దీన్నే భారతదేశ ప్రెస్ చట్టం అంటారు. తర్వాత 1931లో భారతీయ (అత్యవసర) ప్రెస్ చట్టాన్ని లార్డ్ ఇర్విన్ కాలంలో ప్రవేశపెట్టారు. 1799లో పత్రికా సెన్సార్‌షిప్ చట్టం, 1823లో లైసెన్సింగ్ రెగ్యులేషన్స్ చట్టం, 1857లో లైసెన్సింగ్ చట్టం, 1867లో రిజిస్ట్రేషన్ చట్టం, 1878లో ప్రాంతీయ భాషా పత్రికల నియంత్రణ చట్టం ప్రవేశపెట్టారు.

డి) ఇల్బర్ట్ బిల్‌ను 1883 – 84లో లార్డ్‌రిప్పన్ కాలంలో ప్రవేశపెట్టారు. భారతీయ జడ్జీలు యూరో పియన్‌లకు చెందిన నేరాలను విచారించడం అనే హక్కుపై 1883–84లో ఇల్బర్ట్ బిల్లు వివాదం జరి గింది. దీనికి ముందు యూరోపియన్‌లకు చెందిన నేరాలను యూరోపియన్ మెజిస్ట్రేట్‌లు, న్యాయ మూర్తులు మాత్రమే విచారించేవారు. కానీ వైశ్రాయ్ కార్యనిర్వాహక వర్గంలోని సభ్యుడైన సర్ సి.వి. ఇల్బర్ట్ 'కేవలం జాతి వివక్షలపై ఆధార పడ్డ న్యాయపరమైన ప్రతి అనర్హతనూ' పూర్తిగా రద్దు చేశాడు. ఆ తర్వాత అతని పేరుమీద ఈ బిల్లు ప్రవేశపెట్టారు. దీన్ని భారతదేశంలో ఆంగ్లేయులు, యూరోపియన్‌లు తీవ్రంగా విమర్శించారు. చిట్ట చివరకు దీనిపట్ల ఏర్పడ్డ వివాదం కారణంగా ఇల్బర్ట్ బిల్లు సవరించారు. ఈ బిల్లు ప్రకారం యూరోపియన్, బ్రిటిష్ ప్రజలను విచారించే 12 మంది న్యాయసభ్యుల్లో 7 మంది తప్పనిసరిగా యూరోపియన్‌లు ఉండాలనే నిబంధన వచ్చింది.

**5. భారతదేశంలో బ్రిటిష్ పాలనకు సంబంధిం చిన కింది సంస్థానాల చారిత్రక క్రమం?**

(సివిల్స్ – 2004)

1) ఝాన్సీ 2) సంబల్పూర్ 3) సతారా

ఎ) 1, 2, 3 బి) 1, 3, 2

సి) 3, 2, 1 డి) 3, 1, 2

**సమాధానం: సి**

**వివరణ** : సతారా (1848) జైత్‌పూర్, సంబల్‌పూర్ (1849), భగత్ (1850), ఉదయపూర్ (1852), బ్రిటిషర్లు ఆక్రమించారు.

**6. సరైన జతలు గుర్తించండి?**

(సివిల్స్ – 2003)

| కాలం | యుద్ధాలు | |
|---|---|---|
| 1) క్రీ.శ. – 1767– 69 | మొదటి ఆంగ్లో – | మరాఠా యుద్ధం |
| 2) క్రీ.శ. 1790 – 92 | మూడో మైసూర్ | యుద్ధం |

3) క్రీ.శ. 1824 – 26 మొదటి ఆంగ్లో – బర్మా యుద్ధం

4) క్రీ.శ. 1845 – 46 రెండో సిక్కు యుద్ధం

ఎ) 2, 4 బి) 3, 4

సి) 1, 2 డి) 2, 3

సమాధానం : ఎ

**వివరణ:** 1) మొదటి ఆంగ్లో మరాఠా యుద్ధం 1776 – 1782 మధ్య జరిగింది. ఈ యుద్ధం 1782 సాల్బే సంధితో ముగిసింది. 1767 – 69లో హైదరాలీ, బ్రిటిషర్ల మధ్య మొదటి ఆంగ్లో – మైసూర్ యుద్ధం జరిగింది. 1769 మద్రాస్ సంధితో ఈ యుద్ధం ముగిసింది. హైదరాలీ, అతని కుమారుడు, టిప్పు సుల్తాన్‌లు బ్రిటిషర్లపై అనేక విజయాలు సాధిం చారు. మద్రాస్ ముట్టడించాలని ప్రయత్నించిన హైదరాలీతో బ్రిటిషర్లు సంధి చేసుకున్నారు.

2) క్రీ.శ. 1790 – 92లో కారన్ వాలీస్ కాలంలో టిప్పు సుల్తాన్, బ్రిటిషర్ల మధ్య మూడో ఆంగ్లో మైసూరు యుద్ధం జరిగింది.

3) మొదటి ఆంగ్లో – బర్మా యుద్ధం 1824 – 1826 మధ్య జరిగింది. యాందబు సంధితో 1826లో ఈ యుద్ధం ముగిసింది.

4) 1845 – 1846లో మొదటి ఆంగ్లో – సిక్కు యుద్ధం జరిగింది. 1846 లాహోర్ సంధితో ఈ యుద్ధం ముగిసింది. దులీప్ సింగ్‌ను పంజాబ్ పాల కుడిగా, రాణి జిందాన్‌ను అతడి ప్రతినిధిగా బ్రిటి షర్లు గుర్తించారు. రెండో ఆంగ్లో సిక్కు యుద్ధం 1848 – 1849లో జరిగింది. 1849లో పంజాబ్‌ను బ్రిటిషర్లు ఆక్రమించారు.

**7. భారతదేశంలో 1881లో తొలి సారిగా పరిమిత పెట్టుబడితో భారతీయులు స్థాపించిన బ్యాంక్ ఏది?**

**(సివిల్స్ – 2003)**

ఎ) హిందూస్థాన్ వాణిజ్య బ్యాంక్

బి) ఔద్ బ్యాంక్

సి) పంజాబ్ నేషనల్ బ్యాంక్

డి) పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్

సమాధానం : బి

**వివరణ:** 1881 ఫైజాబాద్‌లో పరిమిత పెట్టుబడితో అవుద్ బ్యాంకు పేరుతో భారతీయులు ఒక జాయింట్ స్టాక్ బ్యాంక్ ఏర్పాటు చేశారు.

**8. కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి?**

**(సివిల్స్ – 2003)**

1) ఇబ్రహీం ఆదిల్‌షా 2 రచించిన కితాబి –ఇ–నౌరాసి (పాటల సంకలీకరణం)లో హిందూ దేవతలను, ముస్లిం సాధువులను స్తుతిస్తూ అనేక పాటలు రచించారు.

2) ప్రాచీన సంగీత శైలిలో ఒకటైన 'ఖవ్వాలి' అమీర్‌ఖుస్రూ భారత్‌లో ప్రవేశపెట్టాడు

ఎ) 1 సరైంది

బి) 2 సరైంది

సి) రెండూ సరైనవే

డి) ఏవీ సరికాదు

సమాధానం: సి

**వివరణ:** 1) బీజాపూర్‌ను పాలించిన ఆదిల్‌షాహి వంశంలో 5వ పాలకుడైన ఇబ్రహీం ఆదిల్‌షా–2ను 'జగద్గురుబాద్‌షా'గా కీర్తించారు. షియాలు – సున్నీలు, హిందువులు–ముస్లింల మధ్య సాంస్కృ తిక సమ్మేళనానికి ఇతడు కృషి చేశాడు. హిందూ దేవతలైన సరస్వతి, గణపతిలను పొగుడుతూ గేయాలు రాశాడు. దక్కని భాషలో ఇతడు రచించిన కితాబ్–ఇ–నౌరాస్ (తొమ్మిది రసాల గ్రంథం)లో 59 పద్యాలు, 17 ద్విపదులు ఉన్నాయి. గుల్బర్గా సూఫీ సన్యాసైన హజ్రత్ బందానవాజ్‌కు భక్తుడు. సంగీత నగరంగా పేరు పొందిన నవరాస్ పురా నిర్మించాడు.

2) భారతదేశంలో హిందూస్థానీ సంగీతానికి ఆద్యు డిగా ప్రసిద్ధి చెందిన అమీర్‌ఖుస్రూ సంగీత శైలిలో ఒకటైన 'ఖవ్వాళి' ప్రవేశపెట్టాడు. 'ఖవ్వాలి' అనేక భారతీయ సూఫీల భక్తి ప్రధాన సంగీతం.

**9. కింది వాటిలో సరికానిది గుర్తించండి?**

**(సివిల్స్ – 2003)**

ఎ) బెంగాల్‌లో వ్యవసాయ రెవెన్యూ విధా నాన్ని అలీవర్దాన్ ఖాన్ ప్రవేశ పెట్టాడు

బి) ఫిరంగులు తయారుచేసే అధునాతన కర్మా గారాన్ని రంజిత్‌సింగ్ లాహోర్‌లో స్థాపిం చాడు.

సి) అంబర్‌రాజు జైసింగ్ యూక్లిడ్ రేఖాగణి తాన్ని సంస్కృతంలోకి అనువదించాడు

సమాధానం: ఎ

**వివరణ:** ఎ) బెంగాల్ నవాబుల్లో వ్యవసాయంపై దృష్టి సారించి రెవెన్యూ విధానాన్ని ప్రవేశపెట్టిన వాడు ముర్షిద్ ఖులీఖాన్ (1717– 1727). రైతులకు వ్యవసాయ రుణాలు (తక్కావి రుణాలు) మం జూరు చేసి తిరిగి చెల్లించడానికి సులభ పద్ధతులు ప్రవేశపెట్టాడు.

బి) 1799లో రంజిత్‌సింగ్ లాహోర్‌ను తన రాజ ధాని చేసుకొని అక్కడ ఫిరంగులు తయారు చేసే అధునాతన కర్మాగారం ఏర్పాటు చేశాడు. సైన్యానికి యూరోపియన్ పద్ధతిలో శిక్షణ నిర్వహించి బ్రిటి షర్లకు సమాంతర శక్తిగా ఎదిగాడు.

సి) మీర్జారాజు జైసింగ్ అంబర్‌ను పాలించాడు. గణిత, ఖగోళ శాస్త్రాలపై శ్రద్ధ చూపాడు.

**10. కుతుబుద్దీన్ ఐబక్ ఏ విధంగా మరణించాడు? (సివిల్స్–2003)**

ఎ) ఐబక్‌ను అతని సన్నిహితులు మోసగించి చంపారు.

బి) గజనీ పాలకుడు తాజుద్దీన్ యల్‌డజ్ పం జాబ్‌ను ఆక్రమించేందుకు చేసిన యుద్ధం లో ఐబక్ మరణించాడు.

సి) బుందేల్‌ఖండ్‌లోని కలింజర్ కోటపై దాడి సమయంలో గాయాల వల్ల మరణించాడు.

డి) చౌగాన్ ఆడుతూ గుర్రం మీద నుంచి కింద పడి మరణించాడు.

**సమాధానం: డి**

**వివరణ:** ఢిల్లీ సుల్తాన్ సామ్రాజ్య స్థాపకుడైన కుతు బుద్దీన్ ఐబక్‌కు గుర్రపు పందేలంటే అమితమైన ఆసక్తి. 1211లో గుర్రపు పందెంలో పైనుంచి పడి మరణించాడు.

**11. 1833 చార్టర్ చట్టం ప్రకారం ప్రవేశపెట్టిన అంశాల్లో కింది వాటిలో లేనిది?**

(సివిల్స్-2003)

ఎ) ఈస్టిండియా కంపెనీ వాణిజ్య కార్యకలా పాలు రద్దు చేసింది.

బి) కౌన్సిల్‌లోని ఉన్నతాధికారిని గవర్నర్ జన రల్ ఆఫ్ ఇండియాగా మార్చింది.

సి) కౌన్సిల్‌లో న్యాయ చట్టాలు చేసే అధికా రం గవర్నర్ జనరల్‌కు సంక్రమించింది.

డి) గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లోని న్యాయమం డలికి మొదటిసారిగా భారతీయుడు ఎంపికయ్యాడు.

**సమాధానం: డి**

**వివరణ:** గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో మొదటి సారిగా 1833 చట్టం ప్రకారం న్యాయమండలి ఏర్పాటు చేశారు. తొలి న్యాయ సభ్యుడు లార్డ్ మెకాలే. 1858 వరకు గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో భారతీయులకు స్థానం లేదు.

**12. 1883లో ప్రవేశపెట్టిన ఇల్బర్ట్ బిల్లు కింది విషయానికి సంబంధించింది?**

(సివిల్స్-2003)

ఎ) ఐరోపా వాసులను క్రిమినల్ వ్యవహారాల్లో విచారించడానికి భారత న్యాయమూర్తు లకు అవకాశం కల్పించడం

బి) భారతీయ పత్రికలపై కఠిన ఆంక్షలు విధించడం

సి) భారతీయులకు సివిల్ సర్వీస్‌లు అందు బాటులోకి తీసుకురావడానికి ఆ పరీక్షలు భారత్‌లో నిర్వహించడం

డి) సైనిక చట్ట సవరణ ద్వారా భారతీయులకు ఆయుధాలు కలిగి ఉండే అధికారం ఇవ్వడం.

**సమాధానం: ఎ**

**వివరణ:** 4వ ప్రశ్నలోని 4వ అంశం.

**13. 1942 క్రిప్స్ రాయబారం ముఖ్య ఉద్దేశం?**

(సివిల్స్-2003)

ఎ) అన్ని రాష్ట్రాలూ భారత యూనియన్‌లో చేరితే ఏ విధమైన స్వయం ప్రతిపత్తినైనా భారతదేశానికి కల్పించడానికి ఉద్దేశిం చింది.

బి) రెండో ప్రపంచ యుద్ధం తర్వాత భారతీ యులకు డొమినియన్ ప్రతిపత్తి కల్పిం చడం.

సి) రెండో ప్రపంచ యుద్ధంలో భారత ప్రజలు, రాజకీయ పార్టీలు బ్రిటన్‌కు సహ కరిస్తే ప్రపంచ

యుద్ధం తర్వాత భారత్‌కు సార్వ భౌమాధికారంతో కూడిన స్వాతం త్ర్యాన్ని ఇస్తామనే ప్రతిపాదన.

డి) భారత్‌లోని ఏ రాష్ట్రానికీ ప్రత్యేక రాజ్యాం గం లేకుండా మొత్తం భారత యూని యన్‌కు రాజ్యాంగాన్ని రూపొందించి దాన్ని అన్ని రాష్ట్రాలతో ఆమోదింపజే యడం.

సమాధానం: బి

**వివరణ:** 1939లో హిట్లర్ పోలండ్ ఆక్రమించడంతో రెండో ప్రపంచ యుద్ధం మొదలైంది. ఈ యుద్ధంలో భారత్ పాల్గొంటోందని అప్పటి వైస్రాయ్ లిన్‌లిత్‌గో ప్రకటించాడు. కాంగ్రెస్‌ను సం ప్రదించకుండా ఈ ప్రకటన చేయడంతో ఆ పార్టీ మంత్రులు రాజీనామా చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం, భారతీయుల మధ్య సయోధ్య కోసం 1942లో క్రిప్స్‌మిషన్ భారతదేశానికి వచ్చింది.

**క్రిప్స్ ప్రతిపాదనలు:**

1. యుద్ధానంతరం భారతదేశానికి డొమినియన్ స్థాయి కల్పించడం.
2. యుద్ధ సమయంలో కేవలం రక్షణ రంగం మాత్రం వైస్రాయ్ ఆధీనంలో ఉంచుకొని తక్కిన రంగాలన్నీ భారత ప్రతినిధులకు అప్పగించడం.
3. యుద్ధం ముగిసిన తర్వాత భారతదేశ భవి ష్యత్ నిర్ణయించేందుకు రాజ్యాంగ సమావే శాన్ని ఏర్పాటు చేయడం.

**14. స్వాతంత్ర్యోద్యమ చరిత్రకు సంబంధించి కింది వాటిలో సరికానిది ?**

**(సివిల్స్–2003)**

ఎ) రౌలత్ చట్టానికి నిరసనగా పెద్ద ఎత్తున ప్రజలు జలియన్ వాలాబాగ్‌లో సమావే శమయ్యారు.

బి) ఫార్వర్డ్ బ్లాక్‌ను సుభాష్ చంద్రబోస్ స్థాపించాడు.

సి) హిందూస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ నిర్మా తల్లో భగత్‌సింగ్ ఒకరు.

డి) 1931 కరాచీలో జరిగిన కాంగ్రెస్ సమా వేశంలో గాంధీ–ఇర్విన్ ఒప్పందాన్ని కొం తమంది వ్యతిరేకించారు.

సమాధానం: డి

**వివరణ:** 1931 మార్చి 5న గాంధీ–ఇర్విన్ ఒప్పం దం కుదిరింది. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లపై విధించిన మరణశిక్ష తగ్గించకపోవ డం, వారిని మార్చి 23న ఉరితీయడంతో ఈ ఒప్పం దం పట్ల దేశంలో మిశ్రమ స్పందన, నిరసనలు వ్యక్తమయ్యాయి. భగత్‌సింగ్ మొదలైన వారిని ఉరి తీసిన ఆరు రోజుల తర్వాత అంటే 1931 మార్చి 29న కరాచీలో కాంగ్రెస్ మహాసభ జరిగింది. గాంధీ –ఇర్విన్ ఒప్పందాన్ని ఈ సమావేశం ఆమోదిం చింది. పార్టీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ భవిష్యత్ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా ప్రాథమిక హక్కులు, ఆర్థిక విధానంపై ఈ సమావేశం తీర్మానం చేపట్టింది.

**15. మొగల్ చక్రవర్తి జహందర్ షా పాలన కాలం తొందరగా పూర్తవ్వడానికి కారణం?**

**(సివిల్స్–2003)**

ఎ) వజీర్ అధికారం నుంచి తొలగించడం

బి) మెట్లు ఎక్కుతూ కాలు జారిపడి చని పోవడం

సి) తమ్ముడి కొడుకు యుద్ధంలో ఓడించడం

డి) తాగుడుకులోనై ఆరోగ్యం క్షీణించి మరణించడం

**సమాధానం: సి**

**వివరణ:** 1707లో ఔరంగజేబు మరణం తర్వాత అతని పెద్ద కుమారుడు ముయిజ్జామ్ 67 ఏళ్ల వయసులో చక్రవర్తి అయ్యాడు. ఆయన కుమారులైన బహదూర్ షా-I (1707-1712), జహందర్ షా (1712-1713) చక్రవర్తులుగా కొనసాగారు. 1713లో ఆజిమ్-ఉస్-షా కొడుకైన ఫరూక్ షియార్ జహందర్‌షాను ఓడించి 1713-1719 వరకు చక్రవర్తిగా కొనసాగాడు.

**16. డచ్‌లు భారతదేశంలో మొదటి ఫ్యాక్టరీ ఎక్కడ స్థాపించారు?**

**(సివిల్స్-2003)**

ఎ) సూరత్ బి) పులికాట్

సి) కొచ్చిన్ డి) ఏదీకాదు

**సమాధానం: డి**

**వివరణ:** డచ్ ఈస్టిండియా కంపెనీ 1602లో స్థాపించారు. 1605లో మచిలీపట్నంలో తొలిసారిగా ఫ్యాక్టరీ ఏర్పాటుచేశారు.

**17. బార్డోలి సత్యాగ్రహ నాయకుడు? (సివిల్స్-2003)**

ఎ) సర్దార్ వల్లభాయ్ పటేల్

బి) మహాత్మాగాంధీ

సి) విఠల్‌బాయ్ జె.పటేల్

డి) మహాదేవ దేశాయ్

**సమాధానం: ఎ**

**వివరణ:** గాంధీ జాతీయ రాజకీయ రంగంలో అడుగుపెట్టేసరికి సూరత్(గుజరాత్) జిల్లాలోని బార్డోలి ప్రజలు రాజకీయంగా చైతన్యులయ్యారు. 1926లో వ్యవసాయ పంటల ధరలు పడిపోవడం ప్రారంభించాయి. ఇదే సమయంలో ముంబాయి ప్రభుత్వం భూమిశిస్తును ఒకేసారి 22 శాతం పెంచడంతో బార్డోలి రైతులు పన్ను చెల్లించడానికి నిరా కరించారు. కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించి బార్డోలి విచారణ కమిటీని నియమించారు. పన్ను పెంపు అసమంజసం అని ఆ కమిటీ తేల్చి చెప్పింది. ఈ సమయంలోనే కున్వర్‌జి కళ్యాణ్ మెహతా సోద రుల ఆహ్వానంతో సర్దార్ వల్లభాయ్ పటేల్ పన్ను నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఇందు కోసం బార్డోలి తాలుకాలో 13 రైతుల క్యాంప్‌లు (చవ్వసాలను) ఏర్పాటుచేశారు. ప్రజాభిప్రాయం సమీకరించేందుకు బార్డోలి సత్యాగ్రహ పత్రికను ప్రారంభించారు. ఈ సందర్భంలోనే పటేల్‌కు బార్డోలి మహిళలు 'సర్దార్' అనే బిరుదు ఇచ్చారు.